
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## మంత్రి నారా లోకేష్ మీటింగ్‌లో పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి

- ఈ నెలలో నిర్వహించనున్న మహానాడు ఏర్పాట్లపై చ ర్చ పాల్గొన్న పలువురు మంత్రులు, సీనియర్ నేతలు



**నెల్లూరు రూరల్, మే 14, ప్రభాతవార్త** మహానాడు ఏర్పాట్లపై పొలిట్ బ్యూరో సమావేశానికి ముందు మంగళగిరిలోని తెలుగు దేశం పార్టీ జాతీయ కార్యాలయం లో మహానాడు కమిటీల కన్వీనర్లు, కో కన్వీనర్లతో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమావేశం నిర్వహించారు. మహానా డు ఏర్పాట్ల గురించి నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పలువురు మంత్రులు, సీనియర్ నేతలకు బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, ఎస్.సవిత, పి.నారాయణ, గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామితో పాటు సీనియర్ నేతలు బీద రవిచంద్ర యాదవ్, దామచర్ల సత్య, రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి, వీరంకి వెంకట గురుమూర్తి, మంతెన రామరాజు, సి.భూపేష్ రెడ్డి, ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, ఆర్.మాధవి రెడ్డి, జీవీ ఆంజనేయులు, మంతెన సత్యనారాయణ రాజు, చింతకాయల విజయ్ పాల్గొన్నారు.

## డాక్టర్ శివప్రసాద్, మాలేపాటి సుబ్బానాయుడికి సోమిరెడ్డి అభినందన



**నెల్లూరు, మే 14, ప్రభాతవార్త-వైద్యం** విజయవాడ కార్యాలయంలో సరేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటి బోర్డు చైర్మన్ డాక్టర్ శివప్రసాద్, ఏపీ ఆగ్రో ఇండస్ట్రీస్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు.

## సీఎం సహాయనిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే



**వింజమూరు, మే 14, ప్రభాతవార్త** వింజమూరు మండలం చాకలకొండ గ్రామానికి చెందిన పోలుబోయిన ప్రసాద్ సతీమణి అనారోగ్యంతో బాధపడుతూ సుమారు 6 లక్షలపై నగదును ప్రైవేటు ఆసుపత్రిలో ఖర్చు చేశారు. అయినప్పటికి ఆమె అనారోగ్యంతో మృతి చెందింది. స్థానిక నాయకులు డబ్బు కొట్టు వెంకటేశ్వర్లు ప్రసాద్ ఆర్థిక పరిస్థితిని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఎమ్మెల్యే సీఎం సహాయనిధి కోసం ఆన్‌లైన్ దరఖాస్తు చేసి సుమారు మూడు లక్షల రూపాయలు సీఎం సహాయనిధి నుండి మంజూరు అయ్యే విధంగా కృషి చేశాడు. ఎమ్మెల్యే కృషితో రూ.3లక్షల సీఎం సహాయ నిధి వచ్చింది. రూ.3లక్షల చెక్కును తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా బాధితుడికి అందజేశారు. ఎమ్మెల్యేకి స్తానిక నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, జయ చంద్రారెడ్డి, కృష్ణమూర్తి, తిరుపతి ఆచారి తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ పనులపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే



**వింజమూరు, మే 14, ప్రభాతవార్త** ఉదయగిరి నియోజకవర్గంలో ఎనిమిది మండలాల నుండి ఉపాధి హామీ పథకం పనులపై, ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలపై ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, డ్వామా పీడీ గంగా భవానితో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ఉదయం అన్ని మండలాల ఎంపీడీఓలతో ఉపాధి హామీ పనులపై సమీక్షించారు. అలాగే తర్వాత అన్ని మండలాల ఏపీవోలతో సమీక్ష జరిపి సాయంత్రం ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్స్, సీనియర్ మేట్స్‌తో సమీక్షించారు. ముందుగా ఒక్కో మండలాన్ని తీసుకొని ఆ పని చేస్తున్న సిబ్బందితో మాట్లాడారు. ప్రస్తుతం చేస్తున్న పనులు నూతన పనులను గూర్చి అడిగారు. ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను లేదా మీరు ఇచ్చే సలహాలను ఉంటే చెప్పాలని వాటిని అమలు చేసేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు. పీడీ గంగా భవాని మాట్లాడుతూ పంచాయతీలో ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేయించే కూలీల సంఖ్యను పెంచాలని, అలాగే నిర్దేశించిన కొలతలు ప్రకారం పనులు చేయించి వారికి గిట్టుబాటు కూలి వచ్చేలా చూడాలన్నారు. ఎక్కువ మందికి పనులు కల్పించాలని ఉదయాన్నే పనులకు వెళ్లి ఎండ సమయంలో ఇంటికి వెళ్లే విధంగా పనులు చేయించాలన్నారు. వేసవి సమయం కాబట్టి అందుకు తగిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 8 మండలాల ఎంపీడీఓలు, ఏపీవోలు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## బుజ్జిరెడ్డిని పరామర్శించిన మంత్రి ఆనం



**ఆత్మకూరు, వేం14, ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణ యువత నాయకుడు, ఆనం ప్రధాన అనుచరుడు గొట్టిగుండాల బుజ్జిరెడ్డి ఇటీవల స్వల్ప అనారోగ్యంతో చికిత్స పొందాడు. ఈనేపథ్యంలో బుధవారం వారి నివాసం వద్ద రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి బుజ్జిరెడ్డిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ముళ్ల పొదలు, అపర శుభ్రవాతావరణంలో అంగన్‌వాడీ భవనం



**మనుబోలు మే 14 ప్రభాతవార్త** మనుబోలు మండలంలోని బిసి కాలనీ అంగన్‌వాడీ భవనం ముళ్ళపొదలు, అపరశుభ్రవాతావరణంలో అత్యంత దయనీయంగా ఉంది. ఇక్కడికి గర్బవతులు, బాలింతలు, చిన్నపిల్లలు వస్తుంటారు. ఇటువంటి అపరిశుభ్రవాతావరణంలో వారికి ఏదైనా అనారోగ్యం వస్తే పరిస్దితి ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. అంగన్‌వాడీ సెంటర్‌లు అంటే ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు నిస్తుంది. ఈ అంగన్‌వాడీ పరిస్దితి ఎంపిడిఒ, ఐసిడిఎస్ అధికారులు ఒక్కసారి పరిశీలించి దీనిని బాగు చేయించాలని ఆప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, వేం14 ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి బుధవారం సాయంత్రానికి 0 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 48.213టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్‌ఎఫ్‌సికి 50, ఎన్‌ఎఫ్‌సికి 100, పెన్నా డెల్టాకు 5730, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 95.986మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## ఆటో నగర్ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తా






**కోవూరు, మే 14 ప్రభాతవార్త :** మండలం పడుగుపాడు పంచాయతీ జాతీయ రహదారిలో ఈప్రాంతానికి చెందిన మెకానిక్‌లు ప్రత్యేకంగా ఒక యూనియన్‌గా ఏర్పాటు చేసి మినీ ఆటో నగర్‌ను రూపొందించారు. ఈ మేరకు ఈ భూమి పూజ కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంప్రదాయబద్ధంగా శంకుస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతానికి చెందిన వివిధ పరిశ్రమలకు సంబంధించిన మెకానిక్‌లు ఒకతాటిపైకి వచ్చి అత్యంత విలువైన ఈ ప్రాంతాన్ని వారు కొనుగోలు చేసి ఇటువంటి ప్రాంతంలో ఆటోనగర్ ఏర్పాటుకు వారు ముందుకు రావడం ముందుగా వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానన్నారు. ఈ ఆటో నగర్ అభివృద్ధికి తమవంతుగా ప్రభుత్వం ద్వారా మాట్లాడి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా వారికి తెలియజేశారు. వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని మెకానిక్‌లు కోరిక మేరకు హామీ ఇచ్చారు. అంతకుముందు జాతీయ రహదారి నుంచి మినీ ఆటోనగర్ ప్రాంతం వరకు పెద్ద ఎత్తున మేళతాళాలు, మంగళవాయిద్యాల మధ్య పూలవర్సం కురిపిస్తూ ఎమ్మెల్యేను నాయకులు, కార్యకర్తలు, ఆటోనగర్ యూనియన్ వారు స్వాగతించారు. ఈ కార్యక్రమంలో పెఆన్న డెల్టా ఆయకట్టు చైర్మన్ రాజగోపాల్‌రెడ్డిజిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి, , తహసీల్దారన నిర్మలానందబాబా, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి,ట్రాన్స్ కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రమేష్ చౌదరి, ట్రాన్స్ కో ఏఈ రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు ఇంతా మల్లారెడ్డి, పార్టీ సీనియర్ నేతలు, జెట్టి మదన్‌రెడ్డి, డి. శ్రీనివాసులు నాయుడు, . బెల్లంకొండ విజయకుమార్, సాయిరెడ్డి, మల్లికార్జునరెడ్డి, బాల రవి, నాటకరాణి వెంకట్, ఎం. సుధాకర్, మదన్‌రెడ్డి, సుబ్బానాయుడు, వెంకటేశ్వర్లు, జహంగీర్, జనసేన నేతలు అల్తాఫ్, మున్వర్ బాషా, బీజేపీ నేతలు పోలిశెట్టి సుబ్బారావు, పెద్దఎత్తున నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## స్వయం శక్తి సంఘాల మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

- జిల్లా కలెక్టర్ ఆనంద్ పిలుపు
- ఇందుకూరుపేటలో అరటి నార ఉత్పత్తుల శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



**ఇందుకూరుపేట, మే 14, ప్రభాతవార్త** ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరటి నార ఉత్పత్తుల తయారీ శిక్షనా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. అరటి నారతో ఏయే వస్తువులు తయారు చేస్తున్నారు, శిక్షణ ఎలా ఉంది, శిక్షణ అనంతరం సొంతంగా వస్తువులు తయారు చేయగలరా. ఎంత ఖర్చు అవుతుంది. ఎంత ఆదాయం వస్తుంది. మొదలైన విషయాలను మహిళలను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. మహిళలందరూ సొంతంగా ఆదాయం పొంది కుటుంబాన్ని అభివృద్ధి చేసుకోవడమే ప్రధాన ఉద్దేశంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. అరటి నారతో తయారైన అన్ని వస్తువులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించి మంచి ఆదాయం చూపిస్తామని, ప్రతి ఒక్క మహిళ ఆసక్తిగా మంచి నైపుణ్యంతో శిక్షణ పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. మహిళలందరూ ఈ శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఇంటి నుంచే మెరుగైన ఆదాయం పొందాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వపరంగా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ వ్యర్థాల నుండి సంపద సృష్టించాలనే ముఖ్యమంత్రి ఆలోచన మేరకు రీసైక్లింగ్ యాక్టివిటీస్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు అరటి నారతో వస్తువులు తయారు చేయడానికి మహిళలకు స్కిల్ ఇండియా మిషన్ సహకారంతో శిక్షణ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని ఇందుకూరుపేటలో 30 మంది మహిళలను ఒక బ్యాచ్‌గా ఎంపిక చేసి 30 రోజుల పాటు శ్రీకాకుళం నుంచి ప్రత్యేకంగా విచ్చేసిన అప్పమ్మ ద్వారా శిక్షణ ఇప్పిస్తున్నట్లు చెప్పారు. ప్రతి కుటుంబం నుంచి ఒకరు పారిశ్రామిక వేత్తగా తయారు కావాలనే సీఎం పిలుపు మేరకు జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా అరటినార ఉత్పత్తులపై శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలందరికి అరటి నార ఉత్పత్తులు తయారు చేసేందుకు అవసరమైన మిషనరీ కోసం రుణాలు ఇప్పిస్తామని మంచి లాభం వచ్చేలా మార్కెటింగ్ సైకర్యాలు కల్పిస్తామన్నారు. అరటినార ఉత్పత్తుల్లో ఎక్కువ మంది మహిళలు యూనిట్లు స్థాపిస్తే ఒక క్లస్టర్ డవలప్‌మెంట్ ఫ్రోగ్రాంగా దీనిని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి మహిళ స్వశక్తితో స్వయం ఉపాధి పొందేందుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ పిలుపునిచ్చారు. డీఆర్‌డీఏ ప్రాజెక్టు నాగరాజకుమారి మాట్లాడుతూ ఇందుకూరుపేట మండలంలో అరటి తోటలు అధికంగా ఉన్నాయని, పంట కోసిన తరువాత వృధాగా మిగిలే అరటి బెరడు నుంచి ఇంటికి అవసరమయ్యే అంధమైన బుట్టలు, కుండీలు, సంచులు, మ్యాట్స్, ఇతర చిన్న చిన్న వస్తువులను తయారు చేసేలా శిక్షణ ఇప్పిస్తున్నట్లు చెప్పారు. ఈ శిక్షణ అనంతరం అరటి బెరడు ఉత్పత్తుల తయారీ మిషనరీ కోసం రుణాలు ఇప్పిస్తామని, ఇంటి నుంచే ఉపాధి పొందవచ్చని వివరించారు. ప్రతి మహిళ కూడా క్రమం తప్పకుండా వచ్చి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణ ప్రసాద్, ఏపీఎం సరిత, ఏరియా కోఆర్డినేటర్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీరుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామివారి కళ్యాణోత్సవం

- పాల్గొన్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి
- కళ్యాణోత్సవం సందర్భంగా స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పణ





**ఉలవపాడు, మే 14, ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గం ఉలవపాడు గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి కళ్యాణోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు దంపతులు ఆత్మీయ స్వాగతం పలికారు. సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్వామి వార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారిని దర్శించుకున్న ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చకులచే తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటూరి దంపతులతో కలిసి శ్రీరుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కళ్యాణోత్సవాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఫౌండర్ ట్రస్టీ సుధీష్ చంద్రరెడ్డి కుటుంబ సభ్యులతో పాటు పెద్ద సంఖ్యలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కావలి కాలువకు నీటిని విడుదల చేసిన ఉదయగిరి, కావలి ఎమ్మెల్యేలు





**సంగం మే 14 ప్రభాతవార్త** సంగం హెడ్ రెగ్యులేటర్ నుండి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్‌లు కావలి కాలువకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్బంగా ఆ నియోజకవర్గాల రైతులు, నాయకులు ఎమ్మెల్యేలకి ఘన స్వాగతం పలికారు. కావలి కాలువ హెడ్ రెగ్యులేటర్ వద్ద పూజలు నిర్వహించి నీటిని విడుదల చేశారు. 8.7 టిఎంసిల నీటిని కావలి కాలువకు కేటాయించినట్లు తెలిపారు. సోమశిల డ్యామ్ పూర్తి అయిన తరువాత మొట్టమొదటి సారి అధికారులు మేము సాగునీరు ఇస్తాం రైతులు పంటలు వేసుకోండి అని చెప్పడానికి కారణం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడ అని కావ్యకృష్ణారెడ్డి తెలిపారు. మెట్ట ప్రాంతానికి రెండో పంటకు నీరు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ప్రశంసించారు. పుష్కలంగా నీరు ఇచ్చినందుకు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ప్రత్యేకంగా దన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతు గత ప్రభుత్వం ఐదేళ్ళలో ఇరిగేషన్‌కు ఒక్క రూపాయి ఖర్చుపెట్టిన పాపాన పోలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సిఎం చంద్రబాబునాయుడు సోమశిలను సందర్శించారని తెలిపారు. కూటమి ప్రభుత్వానికి నీటి విలువ, వ్యవసాయం అవసరాల గురించి తెలుసునన్నారు. మేమిద్దరం రైతు కుటుంబాల నుండి వచ్చాం కాబట్టే రైతుల అవసరాలు తెలుసునని అన్నారు. 70 వేల ఎకరాల రైతుల ముఖాలలో ఆనందం చూస్తున్నామని అన్నారు. ప్రత్యేకంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు టిడిపినాయకులు, రైతులు పాల్గొన్నారు.

## కండలేరులో 44.090 టీయంసీల నీటిమట్టం

**రాపూరు, మే14ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు జలాశయంలో బుదవారం ఉదయం నాటికి జలాశయంలో 44.090 టీయంసీల నిటిమట్టం నమెదు అయినట్లు కండలేరు ఎఇ తిరుమలయ్య తెలిపారు. జలాశయం నుండి హెడ్ రెగ్యులేటర్ ద్వారా 830 క్యూసెక్కులు, లో లేవల్ స్యూయిస్ ద్వారా 60 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 110 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1000 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.



## ఉదయగిరి కోనకాలువ తొట్టిని శుభ్రం చేయిస్తున్న సర్పంచ్

**ఉదయగిరి, మే 14, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలోని కోన కాలువ తొట్టిని సర్పంచ్ పాములూరి సామ్రాజ్యం ఆధ్వర్యంలో మంగళవారం శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాములూరి సామ్రాజ్యం, ఉప సర్పంచ్ షేక్ మూర్తుజా హుస్సేన్, పంచాయతీ కార్యదర్శి షేక్ కరిముల్లా ఆధ్వర్యంలో కొండమీద తొట్టి నుండి కోనకాలవ వెంబడి సీతారామపురం రోడ్డు వరకు బ్లీచింగ్ వేసి శుభ్రం చేయడం జరిగింది.



## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**ఆత్మకూరు, మే14, ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలో, ప్రాంతంలో ప్రజలకు ఈ నూతన హాస్పెటల్ ద్వారా మెరుగైన వైద్యసేవలు అందించాలని రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి కోరారు. బుధవారం ఆత్మకూరు పట్టణంలోని స్పార్క్‌సిటీ ఆవరణలో ప్రముఖ ఎముకలు,కీళ్ళు, నరాల వైద్యనిపుణులు డాక్టర్ బి.ఎస్.బి. శ్రీనివాస్ , చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ ఎ.అమర జ్యోతిలు నిర్మించిన పిఎస్‌బి హెల్త్‌కేర్ హాస్పెటల్‌ను మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు ఏరియాలో ప్రముఖ వైద్యులుగా పేరుగాంచిన డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ అమరజ్యోతిలు నూతనంగా హాస్పెటల్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈసందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని డాక్టర్ దంపతులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో నిత్య అన్నదాత , శ్రీసాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వర్‌రెడ్డి, స్థానిక కెకెఆర్ హాస్పెటల్ అధినేత డాక్టర్ జి.సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపవరం వెంకటరమణమ్మ, టిడిపి నాయకులు తుమ్మల చంద్రారెడ్డి, దావా పెంచలరావ్, పులిమి శైలజారెడ్డి, చంద్రా వెంకటసుబ్బానాయుడు, సుంకర పెంచలచౌదరి, కేతా విజయభాస్కర్‌రెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, పలువురు కౌన్సిలర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## డ్రోన్ కెమెరాలతో నిఘా పటిష్టం చేసిన తోటపల్లిగూడూరు ఎస్సై వీరేంద్రబాబు

**తోటపల్లిగూడూరు, మే 14, ప్రభాతవార్త :** తోటపల్లిగూడూరు మండలంలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిని పట్టుకునేందుకు అలాగే బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ ప్రజలకు అంతరాయం కలిగించే వారిపై గట్టిగా నిఘా పెట్టి అలాంటి వాటిని నివారించేందుకు చర్యలు చేపట్టినట్లు తోటపల్లిగూడూరు ఎస్సై వీరేంద్రబాబు పేర్కొన్నారు. గురువారం డ్రోన్ కెమెరాలతో మండలంలోని కోడూరు పంచాయతీలో ఉన్న పాతపాలెం సముద్ర తీరాన డ్రోన్ కెమెరాలను ఎగరవేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ డ్రోన్ కెమెరాలు ద్వారా ఎంతటి మారుమూల ప్రాంతాలలో దాక్కుని అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిని ఇటే పసిగట్టి వారిని పట్టుకుని కఠినంగా శిక్షించేందుకు ఈ డ్రోన్ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ డ్రోన్ కెమెరా వల్ల అసాంఘిక శక్తులను గుర్తించడం చాలా ఈజీగా ఉందని ఆయన తెలిపారు. తోటపల్లిగూడూరు మండలంలో మద్యం సేవించి రోడ్లపై తిరగడం అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించడం ఇలాంటివి చేసేవారిని నిఘా పెట్టి పట్టుకుని జైలుకు పంపడం జరుగుతుందని ఎస్సై వీరేంద్రబాబు యువతను హెచ్చరించారు. అలాగే గంజాయి, మాదక ద్రవ్యాలు లాంటివి ఉన్నాయని తెలిసినా అలాంటివి సేవిస్తున్నారని గుర్తించిన వెంటనే పట్టుకుని జైలుకు తరలించడం జరుగుతుందని మండలంలోని అసాంఘిక శక్తులను హెచ్చరించారు. అలాగే మద్యం సేవించి రోడ్లపై తిరుగుతున్న అలాంటి వారిని కూడా విడిచిపెట్టేది లేదని తెలిపారు. కొత్త వ్యక్తులు ఎవరైనా మీమీ గ్రామాలలో సంచరిస్తూ అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తోటపల్లిగూడూరు ఎస్సై వీరేంద్రబాబు మండల ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శరత్ కుమార్, కానిస్టేబుల్ పవన్ కుమార్, గోపాల్ పాల్గొన్నారు.



## అంధకారంలో గుండుపల్లి

**సీతారామపురం మే 14 ప్రభాతవార్త :** చీకటి పడితే గ్రామాలు అందకారంలో ఉండకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం విద్యుత్ స్తంబాలకు ఎల్ఇడి లైట్లు అమర్చారు.అందులో భాగంగా సీతారామ పురం మండలంలోని గుండుపల్లి పంచాయితీ పరిధిలోని గుండుపల్లి హరిజన వాడలో వీధి స్తంభాలకు లైట్లు ఉన్నప్పటికి వెలగక కాలనీలు చీకట్లో ఉన్న పరిస్థితి ఇటీవల అడపాదడపా కురుస్తున్న వర్షాలకు ఈదురు గాలు కారణంగా విద్యుత్ స్తంభాల వద్ద నిప్పురవ్వలు ఎగిరి పడి వీధిలైట్లు కు విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని సంబంధిత అధికారులకు సమస్యను మొరపెట్టుకున్నా పట్టించుకున్నపాపాన పోలేదని గ్రామస్తులు వాపోతున్నారు.గత రెండు వారాల నుండి గ్రామం చీకట్లోనే ఉందని గ్రామస్తులు తెలిపారు.ట్రాన్స్ అధికారులకు పలుమార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబందిత అధికారులు సమస్యను పరిష్కరించి స్తంభాల వద్ద లైట్లు వెలిగేలా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## నారద మహర్షి జయంతి సందర్భంగా జర్నలిస్టులకు సన్మానం

**నెల్లూరు, మే 14, ప్రభాతవార్త :** ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ.. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో జర్నలిస్టుల పాత్ర అనిర్వచనీయమని ఆర్ఎస్ఎస్ సహప్రాంత ప్రచార ప్రముఖ్ వాసుదేవరావ్ అన్నారు. నారద మహర్షి జయంతి సందర్భంగా సాహితి సుధా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులను వారు ఘనంగా సన్మానించారు. ఏసీ నగర్‌లోని వివేకానంద స్కూల్ లో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులను సన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రాణాలకు తెగించి వార్తలను కవర్ చేస్తూ ప్రజలకు నిస్వార్థ సేవ చేసే వారే జర్నలిస్టులు అని కొనియాడారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలైన బిగ్ టీవి జిల్లా స్టాఫర్ సురేంద్ర నాయుడు, ఛానెల్ 9 రిపోర్టర్ సురేష్, సాక్షి సింగ్ , వార్త శ్రీనులను శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు. అనంతరం బిగ్ టీవీ స్టాఫర్ సురేంద్ర మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని వెలుగులోకి తీసుకురావడం ఎంతో సంతృప్తి నిస్తుందన్నారు. తనను సన్మానించిన సాహితీ సుధా ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.



## మరుగుదొడ్లు లేక అవస్థలు

**ఉదయగిరి, మే 14, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలోని బీట్‌టు సచివాయలంలో సరైన మరుగుదొడ్లు లేక సిబ్బంది వివిధ పనులు నిమిత్తం వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సచివా లయ భవనం ప్రారంభం సమయంలో అధికారులు తూతూ మంత్రంగా శిధిలావస్థలో ఉన్న మరుగుదొడ్డికి మరమ్మత్తులు చేశారు. ఇప్పుడు అందులో చెట్లు, ఏపుగా పెరిగి దారి మూసుకు పోయింది. అధికారులు స్పందించి మరుగుదొడ్లు అందుబాటులోకి తీసుకురావాలనిప్రజలు కోరుతున్నారు.



## ఉదయగిరిలో అక్రమ కట్టడం అడ్డగింత

**ఉదయగిరి, మే 14, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి బాలాజీ నగర్‌లో మురుగు కాలువపై పిల్లర్లు వేసి అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాన్ని సర్పంచ్ సామ్రాజ్యం ఎస్సై శ్రీనివాసులు తమ సిబ్బందితో అడ్డుకున్నారు. ఓ వ్యాపారి తన దుకాణం ముందు ఉన్న కాలువపై నిర్మాణం పనులు ప్రారంభించారు. అధికారులకు ఫిర్యాదు చేశారు. వారు వచ్చి పనులను అడ్డుకున్నారు.

## మాతంగి కృష్ణను కలిసిన నిజ నిర్ధారణ కమిటీ జిల్లా కన్వీనర్ కొప్పాల రఘు

**నెల్లూరు సిటీ, మే 14, ప్రభాతవార్త:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనుల మాటున ఎస్సీ,ఎస్టీ బోగస్ జాబ్ కార్డు సృష్టించి లక్షలాది రూపాయలు అవినీతి చేసిన అవినీతిపరులపై నెల్లూరు నగరంలో ఉపాధి శ్రామికులతో నిరసన ర్యాలీ చేపడుతున్నామని బుధవారం నెల్లూరు నగరంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం నందు తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణను కలిసి ఉపాధి హామీ పనుల అవినీతిపై పోరాటం కరపత్రాన్ని అందజేసి మద్దతు తెలపాలని నిజ నిర్ధారణ కమిటీ జిల్లా కన్వీనర్ కొప్పాల రఘు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పనుల నిజ నిర్ధారణ కమిటీ జిల్లా సభ్యులు, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ మెంబర్ శేషం సదర్శన్, చిన్న అంజిల్ పాల్గొన్నారు.



## 31న నూరుభాష విద్యార్థిని, విద్యార్థులకు అందచేయు ప్రతిభ పురస్కారాలు

**నెల్లూరు సిటీ, మే 14, ప్రభాతవార్త :** స్థానిక టౌన్ హాల్ నందు ఈ నెల 31న ఉదయం 10 గంటలకు నూరుభాష విద్యార్థిని, విద్యార్థులకు అందచేయు ప్రతిభ పురస్కారాలు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ కమిటీ జిల్లా అధ్యక్షులు షేక్ సలీమ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ పదవ తరగతి 500 మార్కులు ఇంటర్‌లో 900 మార్కులు సాధించిన నూరుభాష విద్యార్థుల వివరములు సేకరించి జిల్లా కమిటీ వారికి మే నెల 30వ తేదీన ఉదయము 11 గంటలలోపు అందచెయాలని తెలిపారు. వచ్చిన అప్లికేషన్‌లను పరిశీలించి మే 31 న ఉదయం 10 గంటలకు నెల్లూరు టౌన్ హాల్ నందు జరుగబోవు కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్ ప్రతిభ పురస్కార లను అందచేస్తారన్నారు. అందువల్ల ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఉన్న నూరుభాష నాయకులు అందరూ ఈ కార్యక్రమంకు సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చెయాలని కోరారు.

## మెడికవర్లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**నెల్లూరు, మే14, ప్రభాతవార్త-వైద్యం :** అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా నెల్లూరు మెడికవర్ హాస్పిటల్‌లో హాస్పిటల్ సెంటర్ హెడ్ డాక్టర్ ధీరజ్ రెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం ఘనంగా జరిగింది. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ యశ్వంత్‌రెడ్డి మాట్లాడుతూ చికిత్స చేయండి అని చేరిన నాటి నుంచి కోలుకొని తిరిగి వెళ్లే వరకు వెన్నంటే ఉండి సేవలు చేస్తారు. అనుక్షణం నర్సు సిస్టర్ అంటూ పిలిచినా విసుగు చెందకుండా వస్తారు, మా నర్సులు ఆరోగ్య వ్యవస్థకు వెన్నెముక వంటి వారు, వారి సంక్షేమం, భద్రత మాకు ఎంతో ముఖ్యం, ప్రతి రోగికి అత్యుత్తమైన వైద్యం అందాలని కోరుకుంటున్నాం, అంర్జాతీయ నర్సుల దినోత్సవ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. మెడికవర్ హాస్పిటల్స్ నర్సింగ్ హెడ్ శైలజ మాట్లాడుతూ ఈ ఏడాది నినాదం మన నర్సులు, మన భవిష్యత్తు. నర్సులను ఆదుకోవడం ఆర్థిక వ్యవస్థను బలపరుస్తుంది. నర్సులు ఆరోగ్య సంరక్షణ వ్యవస్థకు గుండె వంటి వారు. అసాధారణమైన వారికి కృషికి ఇవాళ గుర్తు చేసుకుంటున్నాం. వారికి నిరంతరంగా మద్దతునిస్తాం అని అన్నారు. ఒక రోగి నుంచి మరొక రోగి వాళ్లు ఎల్లప్పుడూ తమ సేవలను అందించే బాధ్యతను కలిగి ఉంటారు. రోగులే తమ పిల్లలుగా భావిస్తూ నర్సులు అహో రాత్రులు శ్రమిస్తారు. అటు డాక్టర్లకు, ఇటు రోగులకు వాళ్లు నిత్యం అందుబాటులో ఉండాల్సిందే. ఆసుపత్రుల్లో నర్సులు చేసే పని ఎంతో కీలకమైంది. రోగులకు సేవ అందించడానికి నర్సులు ఎంతో కృషి చేస్తారు. కానీ వాళ్ల పనిని ఎవరు గమనించరు. వారిని గుర్తించడం కోసం ఈ రోజుని జరుపుకుంటాం అని అన్నారు. మెడికవర్ హాస్పిటల్స్ నర్సింగ్ సిబ్బంది సాంస్కృతిక కార్యక్రమాలు, వేడుక విందులు ఏర్పాటు చేశారు. నర్సులు స్వయంగా సంప్రదాయ నృత్యాలు, సంగీత ప్రదర్శనలు, నాటకాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నర్సింగ్ స్టాఫ్, అన్ని విభాగాల అధిపతులు, హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ వేణుగోపాలస్వామి పూల రథోత్సవం

**ఉలవపాడు, మే 14, ప్రభాతవార్త :** ఉలవపాడులో వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం స్వామి వారి కళ్యాణం తో పాటు సాయంత్రం రథోత్సవం వైభవంగా జరిగింది. ఆలయం నుంచి ప్రారంభైన రథోత్సవం పాత ఊరు మీదుగా తిరిగి ఆలయానికి చేరుకుంది. ఉలవపాడుతో పాటు చుట్టు పక్కల గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 7న ప్రారంభమయ్యాయి. గురువారం చప్పరసేవ దొంగల దోపు, శుక్రవారం ముసుగుల సేవ ధ్వజారోహణ జరుగుతాయి. ఈనెల 17న ఏకాంత సేవతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక ధర్మకర్త కోటిరెడ్డి, సుధీష్, చంద్రారెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి వెలగం శ్రీనివాస్ పాల్గొన్నారు.



## హరిప్రసాద్‌కి అభినందనల వెల్లువ

**కలువాయి మే 14 ప్రభాతవార్త :** చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అద్యక్షులు పార్టీ పిఏసి సభ్యులు పసుపులేటి హరిప్రసాద్‌కు కలువాయి జనసేన పార్టీ నాయకులు అభినందలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ హస్తకళా భివృద్ధి కార్పోరేషన్ చైర్మన్‌గా ఎంపికైనందుకు హరిప్రసాద్‌కు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేసినట్లు కలువాయి మండల జనసేన పార్టీ నాయకులు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు గ్రంధి సురేష్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌కి రిడైడ్ ఐఏఎస్ అధికారి ప్రోత్సహకం

**బుచ్చి మే 14 ప్రభాతవార్త :** విభిన్న కార్యక్రమాల ద్వారా విద్యార్దులకు చదువుతోపాటు సంస్కారాలు నేర్పుతున్న స్కూల్ శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్ అని విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ పరశురామ్ అభినందించారు. ఈరోజు పాఠశాలకు పదివేల రూపాయాలు అందజేసి విద్యార్దులను క్రీడాకారులుగా తయారు చేయాలని క్రీడల కోసం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్ మాట్లాడుతు మా పాఠశాలపై అభిమానంతో సహకరించిన పరశురామ్‌కి కరీం బాషాకి ధన్యవాదాలు తెలిపారు.



## సీఎం సహాయనిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే ఇంటూరి

**కందుకూరు, మే 14, ప్రభాతవార్త :** కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లింగసముద్రం మండలం మాలకొం డరాయునిపాలెం గ్రామానికి చెందిన చేబ్రోలు జ్యోతి అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. బుధవారం ఉదయం సీఎం సహాయనిధి నుండి మంజూరైన రూ.65939 చెక్కును ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు.



## వేదపండితుల హోమపూజలతో హోరెత్తిన కావలి కన్యకాపరమేశ్వరి ఆలయ పునఃప్రతిష్ఠ ప్రారంభ మహోత్సవాలు

**కావలి, మే14 ప్రభాతవార్త :** కావలి కన్యకాపరమేశ్వరి ఆలయ పునఃప్రతిష్ఠ కుంభాభిషేక మహోత్సవాలలో భాగంగా బుధవారం వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య హోమపూజలతో కావలి హోరెత్తింది. ఉదయం 9 గంటలకు కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. రాత్రి వరకు ఈ కార్యక్రమాలు నిర్విరామంగా జరిగాయి. గురుప్రార్థన, గోపూజ, యాగశాల ప్రవేశం, గణపతిపూజ, మాతృకానాంది, పంచగవ్యమేళనం, ప్రాశనము, ఋత్విగ్రహణం, అఖండదీపస్థాపనము, అంకురార్పణం, యాగశాల సంస్కారం, చతుర్వేదపారాయణం, వాస్తు, నవగ్రహయోగిని, క్షేత్రపాల సర్వతోభద్రమండల పూజలు, అగ్నిప్రతిష్ఠ, గణపతి, సుబ్రహ్మణ్య, వాస్తుహోమములు, మహామంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, రాత్రికి ఆవాహిత దేవతాపూజ, బింబశుద్ధిహోమం, బింబశుద్ధి, అగ్నిఉతరణ, జలధివాసం, మహామంగళహారతి, మంత్రపుష్పం, చతుర్వేదసేవ, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలతో శృంగేరి పీఠం వేదపండితుల వేదమంత్రాలతో కావలి ఆధ్యాత్మిక వాతావరణంలోకి వెళ్లింది. భక్తులతో ఆలయం కిక్కిరిసి పోయింది. శృంగేరిపీఠానికి చెందిన సందీప్‌శర్మ ఆధ్వర్యంలో వేదపండితులు హోమపూజా కార్యక్రమాలు నిర్వహించారు. విగ్రహాల జలాదివాసం భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆలయ శాశ్వత గౌరవఅద్యక్షులు కందుకూరి వెంకటసత్యనారాయణ, ఆలయ కమిటి అద్యక్షులు ఓలేటి నాగేశ్వరరావు, ఆలయ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో ఈ హోమపూజలు అంగరంగవైభవంగా జరిగాయి. పట్టణంలోని ప్రముఖులు, వ్యాపారస్తులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.



## ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**కందుకూరు, మే 14, ప్రభాతవార్త :** గుడ్లూరు మండలంలోని చెంచురెడ్డిపాలెం గ్రామ నరాల శ్రీనివాస్ రెడ్డి రైతు అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ కందుకూరు నియోజకవర్గ కన్వీనర్ నేతి మహేశ్వరరావు, సీపీఐ కందుకూరు నియోజకవర్గం కార్యదర్శిబూసి సురేష్, సీపీఎం రైతు అనుబంధ సంఘం సభ్యులు దామా కృష్ణయ్యతో కలిసి బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా నేతి మహేశ్వరరావు మాట్లాడుతూ వ్యవసాయం మీద మక్కువతో అప్పుల పాలైన నరాల శ్రీనివాస్‌రెడ్డి ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరం అని అన్నారు. ఇప్పటికే కందుకూరు ప్రాంతంలో వ్యవసాయం వదిలేసి 80 శాతం పైగా రైతులు వలసలు వెళ్తున్న ఈ తరుణంలో ఇలా అప్పులు పాలయ్యే రైతులు దుర్మరణం చెందడం వ్యవసాయం మీద తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. రైతుల ఆత్మహత్యలకు ముఖ్య కారణం నీటి ఎద్దడి ప్రాంతాలలో నీళ్లు పడతాయని బోర్లు వేయడం వేసిన బోర్లలో నీళ్లు పడకపోవడం అలాగే పండిన పంటకి అస్తవ్యస్తంగా ఉన్న మార్కెట్తో సరైన ధరలు లేకపోవడం ప్రకృతి వైపరీత్యాలతో పంటలు పండక పోవడం ఇలా రైతు మరణానికి కారణమువుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు నాయకులు మాధవ, ఏఐటీయుసీ నాయకులు ఆనంద, సీఐటీయు నాయకులు మురళీకృష్ణ పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనుల్లో అక్రమాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటాం

**కందుకూరు, మే 14, ప్రభాతవార్త :** ఉపాధి హామీ పనుల్లో అక్రమాలు చోటు చేసుకుంటే కఠిన చర్యలు ఉంటాయని అసిస్టెంట్ ప్రాజెక్టు డైరక్టర్ బాబురావు అన్నారు. బుధవారం ఆయన కందుకూరు మండలంలోని కోవూరు, నరిశెట్టివారిపాలెం, అనంతసాగరం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మస్టర్లు తనిఖీ చేసి కూలీలకు పలు సూచనలు చేశారు. ఉదయమే కూలీలు పనులకు వచ్చి ఎండ తీవ్రత కాకముందే పనులు ముగించుకోవాలని, కొలతల ప్రకారం పనులు చేయాలని తెలిపారు. పని ప్రదేశంలో కూలీలకు తాగునీరు ఏర్పాటు చేయాలని, ఫీల్డ్ అసిస్టెంట్‌కు సూచించారు. కూలీల వద్ద నగదు వసూళ్లు చేస్తే తీవ్రమైన చర్యలుః కూలీల వద్ద అక్రమంగా నగదు వసూళ్లు చేసిన అధికారుల పేరు చెప్పి వసూళ్లకు పాల్పడ్డ వారిపై తీవ్రమైన చర్యలు ఉంటాయని ఎవరైనా ఇలాంటి వాటికి పాల్పడితే తన దృష్టికి తీసుకురావాలని కూలీలకు విజ్ఞప్తి చేశారు. కూలీల కష్టార్జితం ఎవరికి ఎలాంటి నగదులు ఇవ్వవలసిన అవసరం లేదని మీరు పని చేసిన పని ప్రకారం కొలతలు వేసి మీకు నగదు ఖాతాల్లోకి నేరుగా వేయడం జరుగుతుందని చెప్పారు.



## అన్నూ కౌషిక్ నరసింహకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఇంటూరి

**కందుకూరు, మే 14, ప్రభాతవార్త :** కందుకూరు పట్టణానికి చెందిన వడ్లమూడి చెంచు నారాయణ మనువడు అన్నూ కౌషిక్ నరసింహ ఇటీవల జరిగిన యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షలో అఖిల భారత స్థాయిలో 225 వ ర్యాంకు సాధించిన సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం సాయంత్రం వడ్లమూడి చెంచు నారాయణ నివాసానికి వెళ్లి అన్నూ కౌషిక్ నరసింహకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా కౌషిక్ నరసింహంను ఎమ్మెల్యే శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ను కౌషిక్ నరసింహ ఇంతటి గొప్ప విజయానికి కారణమైన తల్లిదండ్రులకు కూడా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, పట్టణ మాజీ టీడీపీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, షేక్ రఫీ, వద్దేళ్ల రవిచంద్ర, గుర్రం అల్లూరయ్య, చీదెళ్ల వేణు, వలేటి వెంకటేశ్వర్లు, కొత్త వెంకటేశ్వర్లు, గుమ్మ శివ, కోట కిషోర్, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## ఉదయగిరిలో వైభవంగా గంధ మహోత్సవం

**ఉదయగిరి, మే 14, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలోని స్థానిక బస్టాండ్ సమీపంలో అబ్దుల్ కాన్ సా వలి దర్గాలో హజరత్ ఉస్మాన్ సావి రహంతుల్లా అలైహి వారి గంధ మహోత్సవం మంగళవారం రాత్రి వైభవంగా జరిగింది. హక్కుదారులు ఇంటి నుంచి పకీర్లు జరభులు బాణసంచా పేలుళ్ల మధ్య గంధాన్ని ఊరేగింపుగా పురవీధులలో ఊరేగింపుగా దర్గాకు తీసుకువచ్చారు. ప్రత్యేక ప్రార్థనలు చదివింపులు అనంతర గంధాన్ని భక్తులకు పంచిపెట్టారు.



## జాఫర్ అహ్మద్‌కు ఘన సన్మానం

**ఉదయగిరి, మే 14, ప్రభాతవార్త :** విశ్రాంత ఉపాధ్యాయులు జాఫర్ అహ్మద్‌కు బుధవారం ఆయన ముఖ్య స్నేహితులు తన స్వగృహంలోనే ఘనసన్మానం నిర్వహించారు. శాలువా పూలమాలతో సత్కరించి తన సేవలను కొనియాడారు. ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితాన్ని సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధాకర్‌రెడ్డి డాక్టర్ వేణుగోపాల్, లాయర్ శేషారెడ్డి, జనవిజ్ఞాన వేదిక నాయకులు దస్తగిరి అహ్మద్ రామిరెడ్డి లక్కు ప్రసాద్, ఉపాధ్యాయులు గౌస్ భాషా తదితరులు పాల్గొన్నారు.



## ఆదరణ కూడిక కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే

**కందుకూరు, మే 14, ప్రభాతవార్త :** కందుకూరు మండలం పందలపాడు గ్రామానికి చెందిన వర్ల రవికుమార్ ఆదరణ కూడిక బుధవారం జరగగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరై రవికుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, గోచిపాతల మోషే, రామచంద్రారెడ్డి, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కెరియర్ గైడెన్స్ ఫోగ్రాం

**ఉదయగిరి, మే 14, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని గడ్డంవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం 10వ తరగతి పాస్ అయిన విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ ఫోగ్రాం పాఠశాలలో హెడ్ మాస్టర్ ఏ.మాలకొండయ్య, ఎస్ఎంసీ పి.రత్నయ్య అధ్యక్షతన గవర్నమెంట్ పాలిటెక్నికల్ కాలేజీ ఆత్మకూరు టెక్చరర్ పి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పదో తరగతి పాసైన విద్యార్థులకు, 10వ తరగతికి రాబోయే విద్యార్థులు అనగా ప్రస్తుతం 9వ తరగతి చదివిన విద్యార్థులకు, పెరెంట్స్‌కు, అవగాహన కార్యక్రమాన్ని పాలిటెక్నికల్, ఐటీఐ కోర్సుల వల్ల వచ్చేటువంటి అవకాశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం అయింది. ఇందులో భాగంగా విద్యార్థులకు ఆచరణాత్మక నైపుణ్యాలు, పరిశ్రమ సంబంధిత శిక్షణ లభిస్తాయని, పాలిటెక్నిక్‌ల ఐటీఐ విద్య ద్వారా విద్యార్థులు సాంకేతిక రంగాలలో పని చేయడానికి సంసిద్ధులవుతారని తెలిపారు. సాంకేతిక నైపుణ్యాలు విజ్ఞానాన్ని అందిస్తాయని, ఇవి ఉద్యోగం మార్కెటింగ్‌లలో విద్యార్థులకు సిద్ధం చేస్తాయని, ఈ కోర్సులు పూర్తి చేసిన తర్వాత విద్యార్థులు ఐటీ ఇంజనీరింగ్, నిర్మాణం, ఇతర పరిశ్రమలలో చేయడానికి చాలా అవకాశాలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు ఎస్ఎంసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విడవలూరులో నేత్రదానం



**విడవలూరు, మే 14, ప్రభాతవార్త :** విడవలూరు గ్రామానికి చెందిన ఇనమాల బుజ్జమ్మ (90) మృతి చెందారు. కుటుంబ సభ్యుల సహకారంతో మన సేవ సంస్థ వ్యవస్థాపకులు దేవళ్ళ శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలకు బుజ్జమ్మ నేత్రాలను దానం చేశారు. నేత్రాలను ఐ టెక్నీషయన్ సునీల్ స్వీకరించారు.

## నేరాలు అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు

**బిట్రగుంట మే 14 ప్రభాతవార్త :** బోగోలు మండలం లో నేరాలు అరికట్టెందుకు సీసీ కెమెరాలు ఏర్పాట్లు చేస్తున్నట్లు బిట్రగుంట ఎస్ఐ భోజ్య నాయక్ బుధవారం తెలిపారు. బోగోలు మండలం లో జువ్వలదిన్నె, జాతీయరహదారి ముంగమూరు తోటలువద్ద, బోగోలు బజారు సెంటర్ నాలుగు కూడల మధ్య వీటిని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అసాంఘిక కార్యక్రమంలు అదుపుచేయడం లోను, నేరాలు కట్టడి చేయడంలోనూ, అనుమానస్పద వ్యక్తుల సంచారమును గుర్తించడం లోను వీటి పాత్ర ఎంతయినా అవసరం అని గుర్తించి పోలీస్ శాఖ వీటిని ఏర్పాటు చేస్తోంది. మరిన్ని సీసీ కెమెరాలు అవసరమైన చోట్ల ఏర్పాటు చేసేందుకు దాతలు ముందుకు రావాలని పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తోంది.

## బోగోలు లో ఎమ్మెల్యే పరామర్శలు



**బిట్రగుంట మే 14 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన బోగోలులో బుధవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పర్యటించి పలువురును పరామర్శి ంచారు. బేతనియపేట లో అనారోగ్యంతో బాధపడు తున్న గోచిపాతల సంజయ్ ను పరామర్శించి త్వరి తగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే చెంచు లక్ష్మీపురంలో ఇటీవల ఒకరు మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట మండల టీడీపీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. నాగేశ్వరావు, ఎల్. సుదీర్ బాబు, మాజీ ఎంపిటిసి చిలకపాటి వెంకటేశ్వర్లు, సీనియర్ నేత మధుబాబునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన కుటుంబాన్ని ఎమ్మెల్యే ఆదుకోవాలి

**విడవలూరు, మే 14 ప్రభాతవార్త :** మండల కేంద్రం రామ్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న గరికపాటి మల్లికార్జున్ (42) మృతి చెందాడు. కుటుంబ జీవనం కోసం ఊటుకూరు పంచాయతీ తేళ్ల దిబ్బ కాలనీలో నివాసం ఉంటు డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్నికి అండగా ఉండే మల్లికార్జున్ బుధవారం మృతి పట్ల కుటుంబ సభ్యులు శోక సముద్రంలో మునిగిపోయారు. ఈ నిరుపేద గిరిజన కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో తాగునీటి సదుపాయం

**- దళిత కాలనీకి తాగునీరు సరఫరా నిలిపివేస్తున్న నాయకులు, అధికారులు స్పందించాలి**



**విడవలూరు, మే 14, ప్రభాతవార్త :** మండలం ముదివర్తి గ్రామపంచాయతీ హరిజనవాడ కాలనీకి ఎమ్మెల్యే చొరవతో త్రాగునీటి సమస్యపై ప్రజలు తెలియజేయడంతో వెంటనే స్పందించి అధికారులకు మోటర్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కానీ గ్రామంలో కొంతమంది నాయకులు ఇప్పట వరకు త్రాగునీరు సదుపాయం అందించడంలో నిర్లక్ష్యం వ్యవ హరిస్తున్నారు. త్రాగునీటి కోసం దళిత కాలనీలో ప్రజలు ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## అందరికి నష్టపరిహారం అందజేస్తాం



**దగదర్తి, మే 14, ప్రభాతవార్త :** దగదర్తి మండల ప్రాంతమైన కొత్తపల్లి కౌరగుంట గ్రామంలో ఎయిర్‌ఫోర్ట్ సంబంధించిన నష్టపరిహారం గురించి గ్రామ సచివాలయ ప్రాంగణంలో కార్యక్రమం చేప ట్టారు. దీనికి ముఖ్య అతిధిగా తహశీల్దార్ కృష్ణ పాల్గొని ఆయన మాట్లాడుతూ రైతులు గ్రామ ప్రజలకు నష్టపోకుండా చూస్తానని కలెక్టర్ ఆదే శాల మేరకు అందరికి నష్టపరిహారం అందేలా చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమానికి ఆర్ఐ శివ, వీఆర్వో ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పురస్కారాలు అందచేసిన రత్నమ్మ ఫౌండేషన్



**కావలిరూరల్, మే14 ప్రభాతవార్త :** విద్యార్థులకు రత్నమ్మ ఫౌండేషన్ అద్యక్షులు, విశ్రాంత అధ్యాపకులు యంవి. ప్రసాదరావు ప్రతిసంవత్సరంలాగ ఈ సంవత్సరంకూడా ప్రభుత్వ పాఠశాలలో, ప్రైవేటు పాఠశాలలోని 2024-25 సంవత్సరంలో పదవతరగతి పరీక్షాఫలితాల్లో కావలి డివిజన్ స్థాయిలో 590 పైచిలుకు మార్కులు సాధించిన ప్రభుత ్వపాఠశాలల విద్యార్థులు వింజమూరు జెడ్పీహైస్కూల్ జి.జ్ఞాపిక 593 మార్కులు, సర్వాయపాలెం హైస్కూల్ జ్యోష్న 592 మార్కులు, బ్రాహ్మణక్రాక హైస్కూల్ కెవిపిఆర్ భార్గవి 591 మార్కులు, కావలి 8వ వార్డు మున్సిపల్ స్కూల్ సిహెచ్.దివ్యాంజలి 589 మార్కులు సాధించిన వారికి, గణితశాస్త్రంలో వందశాతం మార్కులు సాధించిన వారు కావలి 8వ వార్డు హైస్కూల్ ఎం.దివ్య, వింజమూరు జి.జ్ఞాపిక, బ్రాహ్మణక్రాక కెవిపిఆర్ భార్గవి, జలదంకి షాలిన్‌రాజు, ప్రైవేటు పాఠశాలల 14 మంది విద్యార్థులకు ప్రోత్సాహకంగా మెమెంటోలు, జిప్‌ఫైల్స్‌ను కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ చైతన్య చేతులమీదుగా బుధవారం అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా రత్నమ్మ ఫౌండేషన్ అద్యక్షులు ఎంవి.ప్రసాదరావు, వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అద్యక్షులు షేక్.ఖాదర్‌బాషలు మాట్లాడారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు స్వర్గీయ రత్నమ్మ జ్ఞాపకార్ధంగా విద్యార్థులలో నైపుణ్యత, సృజనాత్మకశక్తి పెంపొందించుకుని మంచి ఫలితాలు సాధించుటకు ప్రతిభాపోటీలు నిర్వహిస్తూ బహుమతులు ఇస్తూ ప్రోత్సహిస్తున్నామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విశ్వశాంతి పాఠశాల కరస్పాండెంట్ రమణయ్య, ఉపతహశీల్దారు మొగల్ సిరాజ్‌బేగ్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు అజిత్‌బాబు, అధ్యాపకులు చంద్రశేఖర్‌రావు, హ్యాపీసేవాసంస్థ సయ్యద్ ఘనీబాష, తదితరులు పాల్గొన్నారు.

## పురిణి చెరువులో యానాదిరైతులను తొలగించడం అన్యాయం



**కావలిరూరల్, మే14 ప్రభాతవార్త :** అల్లూరు మండలంలోని పురిణి చెరువులో యానాది రైతులను తొలగించడం అన్యాయమని దళిత సంఘర్షణసమితి జిల్లా అద్యక్షుడు యస్.మల్లి తెలియచేశారు. కావలి ఆర్డీఓ కార్యాలయం ముందు దళిత సంఘర్షణ సమితి, యానాది సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వ హించడం జరిగింది. ఈ సందర్భంగా యస్.మల్లి మాట్లాడారు. అల్లూరు మండలం పురిణి చెరువులో అక్రమదారులలో పెద్దపెద్ద రైతులను తొలగించకుండా ఎకరా, అర ఎకరా ఉన్నటువంటి యానాది రైతులను తొలగించడం అన్యాయమని తెలియచేశారు. పురిణి చెరువును ఆక్రమించుకున్న పెద్దపెద్ద రైతులను వదిలివేసి యానాదులకు సంబంధించిన భూముల కట్టలు తొలగించివేసి చెరువులో కలిపివేశారని అవేదన వ్యక్తం చేశారు. తొలగించేటపుడు ఇరిగేషన్ అధికారులు చెరువులో ఆక్రమించిన రైతులందరిని తొలగించకుండా కేవలం యానాదులను మాత్రమే తొలగించి యానాదుల కడుపుకొట్టారని తెలియచేశారు. యానాదిసమాఖ్య జిల్లా అద్యక్షురాలు బాపట్ల సత్యవతమ్మ మాట్లాడారు. యానాదులమీదే కక్షకట్టడం అన్యాయమన్నారు. ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకువెళతామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో చౌటూరి భాస్కర్, చౌటూరి ప్రసాద్, కత్తి పద్మ, గ్రామస్తులు అనేకమంది పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే



**కందుకూరు, మే 14, ప్రభాతవార్త :** పట్టణం ఎస్‌వీఎస్ కళ్యాణ మండ పంలో మాదాల నర్సింగరావు, పద్మా వతి కుమారుడు ప్రవీణ్ కుమార్, లక్ష్మీ కళ్యాణిల వివాహం జరగగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వ రరావు హాజరై నూతన వధూవ రులను ఆశీర్వదించారు. ఈ కార్యక్ర మంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయ కులు నాదెళ్ల వెంకట రమణయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతిరాజ్ ఎఇగ మనోహర్



**వరికుంటపాడు, మే14, ప్రభాతవార్త:** వరికుంటపాడు మండలపరిషత్ పంచాయతిరాజ్ ఇన్‌చార్జ్ ఎఇగ మనోహర్ బుధవారం భాద్యతలు స్వీకరించాడు .వింజమూరు టౌన్ సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస ్టెంటుగ విధులు నిర్వహిస్తు జిల్లా అదికారుల ఉత్తర్వులమేరకు వరికుంటపాడు మండలం ఇన్‌చార్జ్ ఎఇగ భాద్యతలు స్వికరించాడు. డిప్యూటి ఎంపిడిఒ నాగూర్‌వలికి జాయినింగ్ రిపోర్డును అందజేశాడు. ఈ సందర్బంగ ఆయన మాట్లాడుతు పంచాయతిరాజ్ పరంగ నిర్వహించే పనులను త్వరిగతిన పూర్తిచేసేల చూస్తానన్నారు.

## రీ సర్వేకు రైతులు సహకరించాలి



**కోవూరు, మే 14 ప్రభాతవార్త :** భూమికి సంబంధించి సమస్యల పరిష్కారానికి గానూ ప్రస్తుతం నిర్వహిస్తున్న రీ సర్వే కార్యక్రమాన్ని రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ నిర్మలానందబాబా అన్నారు. కోవూరు మండలం వేగూరు గ్రామ పంచాయతీలో బుధవారం ఆయన ఎంపీడీవో శ్రీహరిరెడ్డితో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ సర్వే వలన రైతులకు ఎంతో ఉపయోగం అన్నారు. భూ సమస్యల పరిష్కారంకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. అదేవిధంగా గ్రామంలో ఎవరైనా రేషన్ కార్డు, పింఛన్లు తదితర వాటికి సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అర్హత కలిగిన వారికి ప్రభుత్వ పథకాలు అందించేలా తమవంతు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు, పార్టీ నేతలు వేగూరు సుబ్బానాయుడు, కరేటి శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## మొబైల్ బుక్ కీపింగ్ 2.0పై అవగాహన పెంచాలి



**కోవూరు, మే 14 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న పొదుపు గ్రూపులకు మొబైల్ బుక్ కీపింగ్‌లో వచ్చిన 2.0 మార్పులపై వారిలో అవగాహన కల్పించేలా వీవోఏలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఏపీఎం సుబ్బరాజు అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన వీవోఏలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పొదుపు గ్రూపు ప్రస్తుతం ఏ గ్రామంలో గ్రామ సభలు నిర్వహిస్తున్నారో ఆ ప్రాంతం నుంచే డేటా ఎంట్రీ చేసుకోవాలన్నారు. ప్రతి పొదుపు గ్రూపు 31-3-2025 నాటికి ప్రారంభ నిల్వలను తప్పక ఏర్పాటు చేయాలన్నారు. దీనికి సంబంధించిన సీసీ పరిశీలించిన తర్వాత ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. వీవోఏలు కూడా మొబైల్ బుక్ కీపింగ్ 2.0పై అవగాహన చేసుకోవాలన్నారు. ఈ నెల 20వ తేది లోగా ప్రతి వీవోఏ వారి వారి పరిధిలో ఉన్న పొదుపు గ్రూపుల రికార్డులు పారదర్శకంగా పరిశీలించాలన్నారు. అనంతరం ఈ నెల 30వ తేది లోగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర అధ్యక్షురాలు రమ్య, కార్యదర్శి యామిని, కోశాధికారి ప్రియాంక, సీసీలు రాజశేఖర్, రాము, చైతన్యబాబు, శోభ, తదితరులు ఉన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, మే 14 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవ స్థానంలో హనుమజ్జ యంతి ఉత్సవాల్లో భా గంగా బుధవారం ప్రాత:కాలమునే స్వామి వా రికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజా చా ర్యుల ఆధ్వర్యంలో అభిషేకం, పంచామృత స్తపన, సహస్ర నామార్చన కార్యక్రమాలను సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు. ఈ బ్ర హ్మోత్సవాల సందర్భాంగా స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్ర మాలను అత్యంత వైభవంగా చేపట్టారు. పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా దివం గత గాదిరాజు దశరథరామయ్య, వారి కుమారులు, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ప్రసాద కార్యక్రమానికి ఉభయకర్తలుగా గాదిరాజు కృష్ణమూర్తివారి కుమారుడు సునీల్‌కిషోర్ వ్యవహరించారు. రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకిషోర్ స్వామి, నాగేశ్వరరావు స్వామి, ఫణీంద్ర స్వామి, భక్తులు ఉన్నారు.

### - ఆకట్టుకున్న కోలాటం



దేవస్థాన ప్రాంగణంలో హనుమజ్జయంతి బ్ర హ్మోత్సవాల సందర్భంగా నెల్లూరుకు చెందిన శ్రీనివాస వైష్ణవి కోలాట మండలి వారిచే కోలాటం కార్యక్రమాన్ని కడుకమనీయంగా చేపట్టారు. పాటలను లయ బద్దంగా వారు చేపట్టిన కోలాట నృత్యాలు భక్తులను ఎంత గానోఅలరించాయి. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో వెలుగు



**కొడవలూరు, మే 14, ప్రభాతవార్త:** కొడవలూరు దళిత కాలనీ కొన్ని ఏళ్ల నుండి విద్యుత్ సరఫరా సక్రమంగా లేక ఇబ్బందులు పడుతున్న క్రమంలో స్థానిక ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని దళితులు విద్యుత్ సమస్య తెలపగా వెంటనే స్పందించి సంబం ధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి నూతనంగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామస్తులు తెలియ జేశారు. మండల ఇంచార్జ్ శ్రీహరి రెడ్డి ఆధ్వర్యంలో వేగవంతంగా విద్యుత్ సరఫరా పనులు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక టిడిపి నాయకులు కోవూరు వెంకీ, కా కాని మురళీకృష్ణ, దాసరి పవన్ కుమార్, నీటి సంఘం అధ్యక్షులు నక్క రమణయ్య, పాములు చెన్నయ్య, పొన్నూరు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి డిపో బస్టాండ్ అభివృద్ధికి పలు ప్రత్యేక చర్యలు




**రాపూరు, మే 14 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట రోడ్డు రవాణా సంస్థ, రాపూరు డిపో బస్టాండ్ అభివృద్ధికి పలు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు బుదవారం డిపో మేనేజర్ అనీల్ కుమార్ తెలిపారు. అభివృద్ధిలో పనులలో బాగంగా బస్టాండ్‌కు రంగులు వేయించడం జరిగిందన్నారు. దీంతో పాటు ప్రయాణికులు కుర్చునేందుకు ఆదునీకరించిన కూర్చిలు ఏర్పాటు చేశామన్నారు. వేసవిలో ప్రయాణికుల దాహర్తిని తీర్చే నిమిత్తం బస్టాండ్‌లో దాతల సహాయంతో చల్లని కూలింగ్ నీటిని సరఫరా చేస్తున్నట్లు వివరించారు. రాబోయే కాలంలో బస్టాండ్ అభివృద్ధికి, ప్రయాణికుల సౌకర్యార్థం మరిన్ని ఏర్పాట్లు చేస్తామని ఆయన తెలిపారు.

## ఇంటిపేరునే " వార్తగా " మార్చుకున్న బుచ్చి విలేకర్ శ్రీను



**నెల్లూరు మే 14 ప్రభాతవార్త :** దేవర్షి నారద జయంతి సందర్భంగా నెల్లూరు బాలాజీనగర్‌లోని శ్రీ వివే కానంద ఇంగ్లీషు మీడియం స్కూల్ సాహిత సుధాఫౌండేషన్ ఆద్వర్యంలో బుచ్చిరెడ్డిపాళెం వార్త రిపోర్టర్ బచ్చు .శ్రీనివాసరావుని ఘనంగా సన్మానించారు. సాహితి సుధాఫౌండేషన్ సభ్యులు బయ్యా రవికుమార్, ఆర్ఎస్ఎస్ సహ ప్రాంత ప్రచారక్ ప్రముఖ్ వాసుదేవ్‌రావు, ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ గుర్రం నరసింహులు, ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ సురేష్ పలువురు అతిధులు శ్రీనివాసులును శాలువా కప్పి మెమొంటోస్ అంద జేశారు. ఈ సందర్బంగా బయ్యా రవికుమార్ మాట్లాడుతు ఇంటిపేరునే వార్తగా మార్చుకొని 27 సంవత్స రాలు గా తానే పేపర్‌బాయ్, తానే రిపోర్టర్‌గా వ్యవహారించడం అభినందనీయమని అన్నారు. అలాగే పలువు రు అతిధులు ఆయనను అభినందించారు. ఈ సందర్బంగా శ్రీనివాసులు మాట్లాడుతు తన తల్లి ,దండ్రుల తరువాత అంతటిగౌరవాన్ని తన సంస్థకే ఇస్తాననిచెప్పారు. ఈకార్యక్రమంలో సాక్షి రిపోర్టర్ మహేంద్రసింగ్ ని, బిగ్‌టి రిపోర్టర్ సురేంద్ర, చానల్ 9 రిపోర్టర్ సురేష్, లను శాలువాలకప్పి సన్మానించారు. ప్రాణాలకును సైతం త్యగించి ప్రజలకోసం పోరాడే రిపోర్టర్లందరికి తమ ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి వారది జర్నలిస్టులని అన్నారు.

## స్వయం సహాయక సంఘాలకు శిక్షణ

**కావలిరూరల్, మే14 ప్రభాతవార్త :** ఎ.పి ఎస్ఈఆర్‌పి ఆధ్వర్యంలో స్వయం సంహాయక సంఘాలలో ఉన్న మహిళల జీవనోపాధి పెంపొందించి ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్తను తయారు చేయాలన్న ప్రభుత్వ సంకల్పంలో భాగంగా నెల్లూరుజిల్లాలో మొట్ట మొదట సారిగా కావలి క్లస్టర్ హెడ్ క్వార్టర్‌లో ఎసి వెంకటేశ్వర్లు అద్యక్షతన 5 మండలాల సిబ్బంది, ఎపియంలు, సిసిలకు జిల్లాలనుండి వచ్చిన బ్యాంకు లింకేజ్ డిపియం శ్రీనివాసులు, శ్రీనిధి ఎజియం కామాక్షయ్య, ఐబిడిపియం కామాక్షి, ఎసియల్‌పి (యాన్యువల్ క్రెడిట్ అండ్ లైవ్‌లీహుడ్ యాక్షన్‌ప్లాన్) శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణలో గ్రామంలో ఉన్నటువంటి ప్రతి స్వయం సహాయక సంఘాలలో ఉన్న ప్రతి సభ్యురాలికి 2025-26 ఆర్థిక సంవత్సరంలో వారికి కావలసిన కనీస అవసరాలకు మరియు ఆదాయాన్ని పెంపొందించే విధంగా జీవనోపాధుల రుణప్రణాళిక వారే స్వయంగా తయారుచేసుకునేలాగ అన్ని వివరాలను ఈ యాప్‌లో పొందుపరచి తద్వారా గ్రామస్థాయి, మండలస్థాయి, జిల్లా, రాష్ట్రస్థాయి ప్రణాళికను తయారుచేసుకునే విధంగా శిక్షణను ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగా మధ్యాహ్నం నుంచి ప్రాక్టికల్ నాలెడ్జ్‌కోసం 5 మండలాల సిబ్బంది కావలి రూరల్ మండలం రుద్రకోట గ్రామంలో క్షేత్రస్థాయిలో కొన్ని గ్రూపులు మరియు సభ్యులతో కావలి క్లస్టర్ సిబ్బంది అందరూ పాల్గొని లైవ్‌లీహుడ్ యాక్షన్‌ప్లాన్ తయారుచేయడం జరిగింది. ఆఫ్ యొక్క పనితీరును కూడా పరిశీలించి దానిలో ఉన్న మెరిట్స్ డీ మెరిట్‌ని తిరిగి మళ్లీ జిల్లాస్థాయిలో మరియు రాష్ట్రస్థాయిలను చర్చించడానికి ఈ ప్రణాళిక ఎంతగానో ఉపయోగపడుతుందని దానికి మోడల్ మండలంగాను, మరియు రిసోర్స్ మండలంగా ఉన్నటువంటి కావలి మండలాన్ని ఎంచుకుని ఇక్కడకు వచ్చామని తెలియచేశారు. సభ్యులందరికి తెలియచేసి వారికి సంబంధించిన ప్రణాళికను నమోదుచేసి సబ్‌మిట్ చేయడం జరిగిందని వచ్చిన డీపియంలు ఇక్కడ సంఘాల పనితీరును గురించి బాగా పనిచేస్తున్నారని ప్రశంసించడం కూడా జరిగింది. దీనిలో ఎపియం పివి కృష్ణారావు, సిసిలు యస్‌కె రసూల్, బివి ప్రసాద్, యస్ చిరంజీవి, యన్ మాల్యాద్రి, గ్రామసంఘానికి సంబంధించి అద్యక్షురాలు జి.వజ్రమ్మ, విఓ టి.నీలిమ తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువతకు ఆదర్శం టీమ్ సేవియర్స్



**కావలిరూరల్, మే14 ప్రభాతవార్త :** నేటి యువతకు సేవియర్స్ వాలెంటరీ ఆర్గనైజేషన్ (టీమ్ సేవియర్స్) సేవలు ఆదర్శనీయమని ప్రభుత్వ ఖాజీ, సంఘసేవకులు డాక్టర్ ముఫ్తి ఖలీల్ అహ్మద్ తెలియచేశారు. ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాలలో భాగంగా బుధవారం టీమ్ సేవి యర్స్ అద్యక్షులు, రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యులు నల్లిపోగు ప్రణీత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాన్ని డాక్టర్ ముఫ్తి ఖలీల్ అహ్మద్ ప్రారంభించి మాట్లాడారు. టీమ్‌సేవియర్స్ సేవలు అద్భుతమని తెలియచేశారు. ఈ శిబిరంలో 30 మంది రక్తదానం చేయగా ఆర్‌టిసి ఉద్యోగి జె.శ్రీనివాసులురెడ్డి 34వ సారి, రెడ్‌క్రాస్ ఉద్యోగి పద్మావతి 29వ సారి, టీమ్‌సేవియర్స్ సభ్యుడు కొండూరు వినీల్, ప్రైవేటు స్కూల్ ఉపాధ్యాయుడు నెల్లూరు సుభాష్ 20వ సారి రక్తదానం చేయడం విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ ఛైర్మన్ డి.రవిప్రకాష్, వైస్‌ఛైర్మన్ కె.హరినారపరెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూధన్‌రావు, పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరిరెడ్డి, రక్తకేంద్రం వైద్యాధికారి డాక్టర్ రమ్య, టీమ్‌సేవియర్స్ సభ్యులు ధీరజ్, చరణ్, నాగేంద్ర, కరిష్మా, తనిష్క, యశస్విత, తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాల కల్పన



**కావలిరూరల్, మే14 ప్రభాతవార్త :** కావలి ఆర్టీసి బస్టాండ్‌లో ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని ఎపియస్‌ఆర్‌టిసి కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలియచేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడారు. బస్టాండ్ పరిశుభ్రత కొరకు చెత్తబుట్టలను ఏర్పాటుచేయడంతోపాటు ఎప్పటికప్పుడు సిబ్బందిద్వారా శుభ్రం చేయిస్తున్నామని తెలిపారు. తరచూ జరుగుతున్న సెల్‌ఫోన్, జేబుదొంగలు నివారించడానికి సిసి కెమెరాలు ఏర్పాటుచేశామని తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని రెడ్‌క్రాస్ సహకారంతో మంచినీటి చలివేంద్రం ఏర్పాటు, వేసవి కారణంగా వడదెబ్బ నివారించడానికి తగు సూచనలు మైక్‌ద్వారా తెలియచేస్తున్నామన్నారు. పాత మరుగుదొడ్లను రిపేరు చేయించి రంగులు వేయించడంతోపాటు నూతనంగా మూత్రశాల నిర్మాణం ప్రారంభించామని తెలిపారు. బస్టాండ్ మరియు బస్సులలో క్యూఆర్ కోడ్ బోర్డులను ఏర్పాటుచేశామని వాటిద్వారా ఫిర్యాదులు, సూచనలు చేయవచ్చునని తెలిపారు. ప్రతిరోజూ మెకానికల్ సిబ్బంది, సూపర్‌వైజర్లతో కలిసి టెస్ట్‌డ్రైవ్‌చేసి బస్సు కండీషన్ మెరుగు పరుస్తున్నామని తెలిపారు. ఇంకా ఏమైనా సౌకర్యాలు కావాలంటే డయల్ యువర్ డియం కార్యక్రమంలో పాల్గొని సమస్యలు తమ దృష్టికి తేవాలని ఆయన కోరారు.

## నగదు పురష్కారాన్ని గెలుచుకున్న భవ్యశ్రీ



**వింజమూరు, మే 14, ప్రభాతవార్త :** వింజమూరులోని శ్రీ నేతాజీ వికాస్ కళాశాల నందు ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థిని పోలు భవ్యశ్రీ విజయవాడలోని ఏప్లస్ కన్వెన్షన్ సెంటర్లో ఈనెల 12వ తేదీన కాలేజీ మెంటార్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పరీక్షలో అత్యధిక మార్పులు సంపాదించి 50 వేల రూపాయలు నగదు పురస్కారానికి ఎంపికైంది. అదే విధంగా పరుచూరి హేమంత్ స్పెషల్ కేటగిరిలో పది వేల రూపాయల నగదు పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కాలేజీ మెంటార్ సీఈఓ మేదగం రాజశేఖర్‌రెడ్డి వారిద్దరికి విజయవాడలో ఆ నగదు చెక్కులను అందజేసి అభినందించిన ప్రశంసా పత్రాలను అందజేశారు. అదే విధంగా రెండు తెలుగు రాష్ట్రాలలో ఇంజనీరింగ్ కళాశాలలో ప్రవేశ కొరకై అవసరమున్న సూచనలు, సలహాలను ఇంజనీరింగ్ సహాయకులు వెంకటేశులు సంప్రదించాలని ఆయన తెలిపారు. ఆన్‌లైన్‌లో నిర్వహించిన పరీక్షకు రెండు రాష్ట్రాల్లోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా భవ్యశ్రీ తల్లిదండ్రులైన చిన్నపరెడ్డి సుమలతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పరీక్ష నిర్వహణ అధికారి పరుచూరి వెంకటేష్ ఉన్నారు.

## విధుల్లో చేరిన నూతన తహసిల్దార్

**వలేటివారిపాలెం మే 14, ప్రభాతవార్త :** వలేటివారిపాలెం తహసిల్దార్‌గా శీలం శ్రీనివాసరావు బుధవారం విధుల్లో చేరారు. ఒంగోలు రూరల్ డిప్యూటీ తహసిల్దార్‌గా పనిచేస్తూ అడహాక్ తహసిల్దార్‌గా ఆయన పదోన్నతి పొందారు. దీంతో ఆయనను ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాలమేరకు వలేటివారిపాలెం మండల తహసిల్దార్ మరియు మేజిస్ట్రేట్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారానికి శక్తివంచనలేకుండా కృషిచేస్తానన్నారు. ఇందుకు సహకరించాల్సిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తిచేశారు. నూతనంగా విధుల్లో చేరిన తహసిల్దార్‌ను కార్యాలయ సిబ్బంది శింగయ్యతోపాటు పలువురు పుష్పగుచ్ఛంతో ఘనంగా స్వాగతించారు.

## కృష్ణపట్నం అధానీ వాటర్ ప్లాంట్‌కు సోలార్ వెలుగులు

### - హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు



**ముత్తుకూరు, మే 14, ప్రభాతవార్త** ముత్తుకూరు మండలంలోని కృష్ణపట్నం గ్రామంలో అధానీ కృష్ణపట్నం పోర్టు పౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ స్తులకు ప్రతినిత్యం మంచి నీటిని అంది స్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం అధానీ పౌండేషన్ నిర్వాహకులు సోలార్ లైట్లను ప్లాంట్ ఆవరణం బయట ఏర్పాటు చేసారు. ఈ లైట్లు ఏర్పాటు చేయడంతో బాటసారులకు వాటర్ ప్లాంట్‌కు వెళ్లే వారికి ఇబ్బంది లేకుండా చేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే గ్రామంలో ఏ సమస్య వచ్చినా అధానీ పౌండేషన్ ద్వారా రాకేష్‌నిరంజన్ దగ్గరుండి ఆ సమస్యలను వెంటనే పరిష్కరించడంతో పాటు ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేసినందుకు గ్రామస్తులు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న ఆధానీ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలుతెలిపారు. మరెన్నో కార్యక్రమాలు చేసి కృష్ణపట్నంను అభివృద్ధి చేయాలని గ్రామస్తులు వారిని కోరారు.

## అపోలోలో విజయవంతంగా అరుదైన శస్త్ర చికిత్స



**నెల్లూరు, మే 14, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని అపోలో స్పెషాలిటీ హాస్పిటల్‌లో 5 ఏళ్ల చిన్నారికి వైద్యులు అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించామని ఆ ఆసుపత్రి వైద్యులు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని అపోలో ఆసుపత్రిలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ఆసుపత్రి డైరక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీస్ మాట్లాడుతూ నెల్లూరులో ఈ తరహా శస్త్ర చికిత్స నిర్వహించడం ఇదే ప్రథమం అని తెలిపాడు. ఈ మేరకు బుధవారం వివరాలను వెల్లడించారు. తిరుపతి జిల్లా గూడూరు పట్టణానికి చెందిన 5 ఏళ్ల చిన్నారికి రోడ్డు ప్రమాదంలో తలకు గాయాలు కాగా నెల్లూరు అపోలో హాస్పిటల్ ఎమర్జెన్సీకి వారి కుటుంబ సభ్యులు తీసుకొచ్చారన్నారు. అపస్మారక స్థితిలో ఉన్న చిన్నారిని ఐసీయూలో ఉంచి మరుసటి రోజు సీటి స్కాన్ ద్వారా పరీక్షించగా కుడివైపు మెదడులోని ముఖ్య భాగంలో రక్తం గడ్డ కడుతూ ఉండటాన్ని గుర్తించామన్నారు. తక్షణం శస్త్ర చికిత్స నిర్వహించాలని వారి కుటుంబ సభ్యులకు తెలియజేయగా వారి అంగీకారంతో అధునాతన పద్ధతుల్లో శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించామని చెప్పారు. సాధారణంగా అయితే ఇలాంటి రోగికి పుర్రెలో ఎక్కువ భాగం ఎముకను తొలగించి ఈ తరహా ఆపరేషన్లు చేస్తారని, అలా చేస్తే రోగి కోలుకోవడానికి ఎక్కువ రోజులు సమయం పట్టడమే కాకుండా రక్త స్రావం కూడా అధికంగా ఉంటుందని అన్నారు. నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్‌లో అధునాతన వైద్య పరికరాలను ఎప్పటికప్పుడు అందుబాటులోకి తీసుకొస్తున్నామని తద్వారా ఈ బాలికకు మినీ మల్లి అప్రోచ్ ఇమేజ్ విధానం అంటే కి హోల్ పద్ధతి ద్వారా శస్త్ర చికిత్సను నిర్వహించినట్లు వైద్యులు తెలియజేశారు. ఈ పద్ధతి ద్వారా ఎండోస్కోపి, మైక్రోస్కోపిని ఉపయోగించి అతి చిన్న కత్తితో మెదడులో గడ్డ కట్టిన రక్తాన్ని పూర్తిగా తొలగించినట్లు డాక్టర్ శ్రీరాం సతీష్, డాక్టర్ వెంకట్ పేర్కొన్నారు. ఈ తరహా శస్త్ర చికిత్సను నిర్వహించడం నెల్లూరులో ఇదే ప్రథమం అని తెలియజేశారు. ఈ కీ హోల్ విధానం ద్వారా శస్త్ర చికిత్స చేయడంతో బాలిక కేవలం గంటల వ్యవధిలోనే కోలుకుందని, రెండు రోజుల్లోనే పూర్తి ఆరోగ్యంతో డిశార్చి అయినట్లు వెల్లడించారు. ఈ విలేకర్ల సమావేశంలో బాలికతో పాటు ఆసుపత్రి యునైటెడ్ బాలరాజు న్యూరో విభాగం వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

### :జిల్లా వైద్య అధికారి



**కొడవలూరు, మే 14, ప్రభాతవార్త** : కొడవలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఎయిడ్స్, టిబి ప్రత్యేక డాక్టర్ ఖాదరవల్లి ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన వైద్య అధికారులతో మాట్లాడుతూ ప్రస్తుతం టీబి రోగులకు ఎగ్జామినేషన్స్ అందుతున్న సేవలు గురించి కొనియాడారు. అలాగే నేషనల్ హెల్త్ మిషన్ సంబంధించి కార్యక్రమాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శివ, వైద్య అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

## నారా లోకేష్‌ను కలిసిన మాలేపాటి



**దగదర్తి, మే 14, ప్రభాతవార్త** రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి, యువ నాయకులు నారా లోకేష్‌ని బుధవారం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనకు రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా ఎంపిక చేసినందుకు లోకేష్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. లోకేష్ సుబ్బన్న అంటూ సంభోదిస్తూ రాష్ట్ర పదవి అలంకరించినందుకు, జన్మదినాన్ని పురష్కరించుకుని శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా శ్రీ లక్ష్మి ప్రసన్న వెంకటేశ్వరస్వామి రథోత్సవం



**కొడవలూరు, మే 14, ప్రభాతవార్త** : మండలం నార్త్ రాజుపాలెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ లక్ష్మి ప్రసన్న వెంకటేశ్వర స్వామి రథోత్సవం అత్యంత వైభవంగా చేశారు. స్వామి అమ్మవార్ల కుఉదయం వివిధ రకాలపూజ కార్యక్రమాలు చేయడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పోశంరెడ్డి దిలీప్‌రెడ్డి, మధురిమ వ్యవహరించారు. ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

## నిఘా నీడలో నెల్లూరు జిల్లా

### - సాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసే చర్యలు



**నెల్లూరు క్రైమ్ మే 14 ప్రభాతవార్త** : ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు తావివ్వకుండా, శాంతిభద్రతలకు విఘాతాన్ని కలిగించే చర్యలు నిరోధించే కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రోన్ల సాయంతో నిఘా ఏర్పాటు చేశారు. జిల్లా యస్.పి. జి కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు, ఏఎస్పి సిహెచ్ సౌజన్య సూచనల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ అధికారుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. నెల్లూరు జిల్లాలోని శివారు ప్రాంతాలలో నేరాలకు చెక్ పెడుతూ, జల్లెడ పడుతున్నారు. అందులో భాగంగా బుధవారం ఓపెన్ డ్రింకింగ్ పై ఉక్కుపాదం మోపుతూ కేసులు నమోదు చేయడం జరిగింది. గ్యాంబ్లింగ్, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై నిర్మానుష్యమైన ప్రదేశాలలో డ్రోన్ నిఘా ఉంచుతున్నారు. ఓవర్ స్పీడ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్‌లను గుర్తించి జరిమానాలు విధిస్తున్నారు. క్రైమ్ ప్రోన్ ఏరియాలపై డ్రోన్ కెమెరాలను ఉపయోగించి నిరంతరం పర్యవేక్షిస్తూ, బహిరంగంగా మద్యం సేవించడం, గంజాయి వినియోగం, పేకాట నిర్వహణ, ఈవ్ టీజింగ్, చైన్ స్నాచింగ్, రహదారి ప్రమాదాలు, దొంగతనాలు,రద్దీ ప్రాంతాలు,ఇతర అసాంఘిక కార్యకలాపాలు, నేరాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టడం జరిగిందని ఎస్పీ తెలిపారు. నేరాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న నిశితమైన ప్రదేశాలను ముందుగా గుర్తించి, పాడుపడిపోయిన బంగ్లాలు, తోటలు, బహిరంగ ప్రదేశాలను, పార్కులు, నదీ తీరాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి, నిఘా ఏర్పాటు చేయడం జరుగుతోందని, ఎవరైన చట్ట వ్యతిరేక మరియు క్రిమినల్ చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చ రించారు. గంజాయి సేవించడం, అమ్మడం, రవాణా చేసే వారు పట్టుబడితే చట్ట ప్రకారం కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో ఇకపై సాంకేతికతతో అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, నేరాల నియంత్రించుటకు వినూత్న చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే డయల్ 112 లేదా ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కి తెలపాలని కోరారు.

## బ్రహ్మోత్సవాల అనంతరం పల్లకీలో గోనుపల్లికి శ్రీవారు



**పెంచలకోన(రాపూరు),14ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారికి నిర్వహించిన బ్రహ్మోత్సవాలు ముగియ దంతో బుదవారం శ్రీ పెనుశిల లక్ష్మీ నృసింహ స్వామి, ఉభయదేవేరులతో పల్లకీలో తిరిగి గోనుపల్లి గ్రామానికి చెరు కున్నారు. ఉదయం స్వామి,అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకీలో వుంచి స్వామి వారిని పల్లకీలో గోను పల్లికి కాలినడకన బోయిలు మోసుకుం టూ తీసుకువెల్లారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల సేవా కమిటీ చైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చకుడు గుండ్లూరు శశి స్వామి,సేవా కమిటీ సభ్యులు, తదితరులు కోనలో స్వామి వారి ముఖ ద్వారం వద్ద స్వామి అమ్మవార్లకు వీడ్కోలు పలికారు. అనంతరం స్వామి వారిని గోనుపల్లిలోని స్వామి వారి ఆలయానికి చేర్చి అక్కడ పూజలు నిర్వహించారు. రాత్రి గోనుపల్లి గ్రామంలో స్వామి వారికి గ్రామోత్సవం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు, గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు.

## వైభవంగా శివ పార్వతుల కళ్యాణం



**కోవూరు, మే 14 ప్రభాతవార్త** : కోవూరులోని బుద్దివారి వీధిలో వెలసి ఉన్న శ్రీ చాముండేశ్వరి దేవస్థానంలో బుధవారం శివపార్వతుల కళ్యాణం కార్యక్రమాన్ని కడు కమనీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రుత్వికులు మల్లికార్జునరావు శివ పార్వతుల కళ్యాణ విశిష్టతను భక్తులకు వివరించారు. ఈ కళ్యాణ కార్యక్రమాన్ని కనులరా గాంచినా.. చెవులారా విన్నా మంచి జరుగుతుందని ఈ సందర్భంగా వారు భక్తులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. అనంతరం కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో దేవాంగ సంక్షేమ నేతలు పిచ్చిక మధుసూదన్‌రావు, భువనగిరి మల్లికార్జున, నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.



**- వైభవంగా గ్రామోత్సవం** శ్రీ చాముండేశ్వరి దేవస్థానంలో బుధవారం రాత్రి శివపార్వతుల గ్రామోత్సవం కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామోత్సవ కార్యక్రమం కోవూరు పురవీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ గ్రామోత్సవ కార్యక్రమంలో దేవాంగ సంక్షేమ నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గజవాహన సేవలో కోదండరాముడు



**కోవూరు, మే 14 ప్రభాతవార్త** : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వా మి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అంతకుముందు స్వామివారికి దేవస్థానం ఆధ్వర్యంలో పల్లకి సేవ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో చేపట్టారు. బుధ వా రం స్వామివారు గజ వాహనంలో భక్తులకు దర్శనమి చ్చారు. ఈ సందర్భంగా ఆయన కోవూరు పురవీధుల్లో ఊరేగారు. గజవాహన కార్యక్రమానికి ఉభయకర్తలుగా గాదిరాజు సుబ్బరామయ్య- శేషమ్మల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

## ట్రైనీ డీఎస్పీకి.. సీఐగా బాధ్యతలు



**కోవూరు, మే 14 ప్రభాతవార్త** : కోవూరు సర్కిల్ కార్యాలయంలో ట్రైనీ డీఎస్పీ శివ ప్రియ సీఐగా రెండు నెలల పాటు శిక్షణ పొందేందుకు బుధవారం బాధ్యతలు చేపట్టారు. కోవూరు సీఐవి.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ రెండు నెలల పాటు సర్కిల్ కార్యాలయంలో సీఐగా విధులు నిర్వహిస్తూ సర్కిల్‌కు సంబంధించిన పలు విషయాలపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుంటారన్నారు.

## చెక్ బౌన్స్ కేసులో జైలు శిక్ష, జరిమానా

**కోవూరు, మే 14 ప్రభాతవార్త** : బ్యాంకులో వేసిన చెక్కు చెల్లకపోవడంతో ఆ చెక్కు ఇచ్చిన నిందితునికి ఆరు నెలలు జైలు శిక్ష, రూ. 5 వేలు జరిమానా విధిస్తూ స్పెషల్ జుడీషియల్ మేజిస్ట్రేట్ ఐ. కృష్ణయ్య బుధవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు కోవూరులోని శాంతినగర్‌కు చెందిన పి. సురేంద్రరెడ్డి, కోనేటి కయ్యలు ప్రాంతానికి చెందిన పి. శ్యామ్ ప్రసాద్‌కు 3.5 లక్షల చొప్పున రెండు సార్లు రుణం ఇచ్చారు. ఈ నేపథ్యంలో శ్యామ్‌ప్రసాద్ 23-1-2017న మొత్తం అమౌంట్‌కు సంబంధించి రూ.8.50 లక్షల చెక్కును సురేంద్రరెడ్డికి అందజేశారు. ఈ మేరకు సురేంద్రరెడ్డి చెక్కును బ్యాంకులో జమచేయడంతో అందులో నిధులు లేక చెక్కు బౌన్స్ అయింది. ఈ మేరకు సురేంద్రరెడ్డి కోర్టును ఆశ్రయించారు. కోర్టులో నిందితుడిపై మోపిన నేరం రుజువు కావడంతో నిందితుడు శ్యామ్ ప్రసాద్‌కు 6 నెలలు జైలు శిక్ష, రూ.5 వేలు జరిమానా విధించారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ మాల్యాద్రి వ్యవహరించారు.

## రాధారాణి సేవలు ఇతరులకు స్ఫూర్తిదాయకం



**కోవూరు, మే 14 ప్రభాతవార్త** : కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యయులుగా పనిచేసిన రాధారాణి ఇటీవల డైట్ కళాశాలకు బదిలీ అయింది. ఈ మేరకు బుధవారం పాఠవాల సమావేశ మందిరంలో రాధారాణి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి-2 వై. చెంచులక్ష్మమ్మ మాట్లాడుతూ రాధారాణి ఈ ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయురాలుగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఈ పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేశారన్నారు. దాతలతో మాట్లాడి పాఠశాలను ఆకర్షణీయంగా అందరూ ఆకట్టుకునేలా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారు. దీనికి తోడు పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో కూడా ఈ పాఠశాల విద్యార్థులకు మంచి ఫలితాలు వచ్చేలా తమవంతు చొరవ తీసుకున్నారన్నారు. గతంతో పోలిస్తే ఈ పాఠశాలను జిల్లా అధికారులు అభినందించేలా తనవంతు పాత్ర పోషించారన్నారు. ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు తప్పవని, అయితే పనిచేసే చోట బాధ్యతగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకున్న వారు ఎప్పటికీ ప్రతి ఒక్కరి హృదయాల్లో నిలిచిపోతారన్నారు. ఆ కోవకు చెందిన వారే రాధారాణి అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రమీలమ్మ, ఆత్మ మాజీ చైర్మన్ కె. సుధాకర్‌రెడ్డి, గ్రామ పెద్దలు మారంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పొన్నవోలు సుధీర్‌రెడ్డి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రమేష్, తదితరులు ప్రసంగించారు. అనంతరం బదిలీపై వెళ్తున్న రాధారాణి దంపతులను భారీస్థాయిలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠవాల ఉపాధ్యాయులు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

## సిబియస్ఈ ఫలితాల్లో సత్తా చాటిన అవెన్యూస్ విద్యార్థులు



**నెల్లూరు, మే 14 ప్రభాతవార్త - విద్య** సిబియస్ఈ పదవ తరగతి ఫలితాల్లో నగరంలోని స్థానిక బ్రహ్మానందపురంలోని అవెన్యూస్ సీనియర్ సెకండరీ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచి సత్తా చాటారు. లక్ష్మీ విజ్వల్ 485 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలువగా, పెంచల సాయి పవన్ 480 మార్కులతో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అలాగే సయ్యద్ రిహాన్ 476 మార్కులతో తృతీయ స్థానాన్ని సాధించారు. ఈ సందర్భంగా స్థానిక పాఠశాలలో విద్యార్థులకి అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్వేత సంధ్యా మాట్లాడుతూ ఈ ఫలితాలు విద్యార్థుల పట్టుదల,ఉపాధ్యాయుల శ్రమ,తల్లిదండ్రుల సహకారానికి ప్రతిఫలమన్నారు. తమపాఠశాలలో 100 ఉత్తీర్ణత నమోదవడం గర్వకారణమన్నారు. విద్యాసంస్థల కరస్పాండెంట్ పెనుబల్లి కృష్ణ చైతన్య మా ట్లాడుతూ ఉత్తమ ఫలితల సాధన టీమ్ వర్క్‌కి అద్భుత ఉదాహరణ అని పేర్కొన్నారు. విద్యార్థుల కృషి, టీచర్ల నిబద్ధత కలిసి ఈ విజయాన్ని సాకారం చేశాయని, భవిష్యత్తులో వీరు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకున్నారు.విద్యార్థులకి పుష్ప గుచ్చాలని అందించి అభినందించారు. పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లే టౌన్ బాక్స్ క్రికెట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**కందుకూరు, మే 14, ప్రభాతవార్త** కందుకూరు పట్టణంలోని కోవూరు రోడ్డు సాయిబాబా గుడి ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ప్లే టౌన్ బాక్స్ క్రికెట్ ను నిర్వాహకుల ఆహ్వానం మేరకు బుధవారం ఉదయం ముఖ్య అతిధులుగా పాల్గొని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సీహెచ్‌వీ బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కందుకూరు పట్టణంలో చిన్నారులను క్రికెట్ క్రీడాకారులుగా తయారు చేయుటకు, క్రికెట్ ఆడుకునేందుకు బయట ప్రాంతాలకు వెళ్లకుండా కందుకూరు పట్టణ ప్లే టౌన్ బాక్స్ క్రికెట్‌ను ప్రారంభించటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పట్టణంలో ఇలాంటి నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నిర్వాహకులు డాక్టర్ డి.తిరుమలరావు, జొన్నాదుల శివరామకృష్ణ, చిన్ని రాజేష్, పబ్బిశెట్టి సురేష్‌ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అభినందించారు. ముందుగా కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, డీఎస్పీ సీహెచ్‌వీ బాలసుబ్రహ్మణ్యంని ప్లే టౌన్ బాక్స్ క్రికెట్ నిర్వాహకులు ఘన స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, బీజేపీ నాయకులు ఘట్టమనేని హరిబాబు, కొత్తూరి వెంకట సుధాకర్‌రావు, డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, పవన్ కుమార్, బాలరామకృష్ణ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మీ నరసింహుని కళ్యాణం చూతము రారండి

## అంగరంగ వైభవంగా కళ్యాణోత్సవం





**వింజమూరు మే 14, ప్రభాతవార్త** వింజమూరు మండలం నల్లగొండ గ్రామంలో వెలసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కాంచిన వారికి పాపహరణంగా కళ్యాణ మహో త్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. తిరుమల వేద పండితులు తనూజ్ విష్ణువర్ధన్ ఆచార్యులు బృందం ఆలయ ప్రధాన అర్చకులు పరంకుశం సత్యనారాయణ చార్యులు ఆధ్వర్యంలో ఆలయ పాలక మండలి ఛైర్మన్ ఎల్‌సి కొండారెడ్డి పర్యవేక్షణలో స్వామివారి కళ్యాణం నిర్వహించారు. నంబూరి మనోజ్ లతా దంపతులు అన్నపురెడ్డి మోహన్‌రెడ్డి సంధ్య దంపతులు ఉభయకర్తలుగా స్వామివారి కళ్యాణ సామాగ్రిని అందజేశారు. ముందుగా ఆలయంలో స్వామివారికి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకములు హోమములు జరిపించి సర్వాలంకృత భూషణంగా అలంకరించి నూతన వధూవరులుగా తీర్చిదిద్దారు. స్వామివారిని అమ్మవారిని కళ్యాణ వేదికకు చేర్చారు. వేదికపైన స్వామి వారు స్వామివారికి ఎదురుగా దేవేరులను ఉంచారు. మానవ వివాహం జరిగినట్లుగా స్వామివారి వివాహ తంతు కూడా అలాగే జరిపించారు. ముందుగా స్వామివారికి అమ్మవార్లకు సంబంధించిన విశేషాలను భక్తులకు తెలియజేశారు.కంకణ ధారణచేయించి వివాహానికి ఇరువురిని సిద్ధం చేశారు. తదుపరి కన్యాదాన కార్యక్రమాన్ని అతి వైభవంగా నిర్వహించి అందులోని అంతరార్థాన్ని భక్తులకు తెలిపారు. కన్యాదానం చేయడం అంటే తరతరాలుగా వస్తున్న పాపాలన్నీ తొలగిపోతాయని తెలియజేశారు. తదుపరి కళ్యాణ ఘట్టంలో అతి ముఖ్యమైన అంశం గుణజీర ధారణ (జిలకర బెల్లం) చేయించారు. స్వామివారికి అమ్మవారి శిరసులపై జిలకర బెల్లం కలిపిన పదార్థాన్ని ఉంచారు. ఈ ఘట్టం ముహూర్తం నిర్ణయించిన సమయంలోనే ఉంచాలని ఇది వివాహ ఘట్టంలో అతి ముఖ్యమైనదని తెలిపారు. దీనిలోని అంతరార్థం ఇరువురి మానసిక పరిస్థితులను ఒకరికొకరు అర్థం చేసుకుని అన్యోన్యంగా ఉండేందుకు తోడ్పడుతుందన్నారు. అదే విధంగా స్వామివారి మెడలో నుండి తీసిన మాలను అమ్మవారికి అమ్మవారి మెడలో నుండి తీసిన మాలను స్వామివారికి మాల మార్పిడి కార్యక్రమాన్ని వేద పండితులు నాట్యం చేస్తూ అమ్మవారికి అయ్య వారికి మార్పు చేసి ఘట్టం అతి మధురంగా చూడచక్కగా ఉంది అంటే మాల యొక్క భారాన్ని మేడా మోస్తుంది. అదే విధంగా అమ్మవారి బాధ్యతను స్వామివారు స్వామి వారు బాధ్యతను అమ్మవారు భరించాల్సి ఉందని అంతరార్థాన్ని తెలుపుతుందని ఆయన తెలిపారు



.అంటే మంగళసూత్రం ధారణ చేయగానే వారి యొక్క బాధ్యత భర్తపై ఉంటుందని అదే విధంగా భార్యాభర్తల మధ్య అనురాగము అనుబంధము సుసంపన్నంగా ఉంటుందని అప్పుడే భక్తులను కాపాడడం జరుగుతుందన్నారు. గుణజీర ధారణ కార్యక్రమం తర్వాత అతి ముఖ్యమైనది మంగళ సూత్ర ధారణ ఈ ఘట్టంలో ఉభయకర్తల తెచ్చిన పట్టు వస్త్రాలను స్వామివారికి అమ్మవార్లకు ధరింపచేసి ఆ వస్త్రాలపై ముత్యాల తలంబ్రాలను పోశారు.అర్చకులు చేసిన ఈ తలంబ్రాలు ఘట్టం కన్నుల పండుగ జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కళ్యాణ ఘట్టాన్ని కనులారా తిలకించారు. చివరిగా స్వామివారికి చదివింపుల రూపంలో తమకు తోచిన విధంగా నగదును సమర్పించారు. అనంతరం స్వామివారి ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమాలన్నింటిని ఆలయ పాలక మండల చైర్మన్ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. మధ్యాహ్నాంభక్తులకు అన్నదాన సమాజంవారిచే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో మాజీ పాలక మండలి చైర్మన్లు అన్నపురెడ్డి మోహ న్‌రెడ్డి, అన్నపురెడ్డి మురళిరెడ్డి, లెక్కలమాలకొండరెడ్డి, రూపినేని వెంకటేశ్వర్లు నాయుడు, అంకినపల్లి ఓబుల్‌రెడ్డి, అంకనపల్లి శివశంకర్‌రెడ్డి, పాలక మండలి సభ్యులు వారి కుటుంబ సభ్యులు బంధువులు అశేష జన భక్త బృందము తదితరులు ఉన్నారు.